www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
సోమవారం 10 మార్చి 2023

మహేష్‌బాబు ఫ్యాన్స్ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కాగజ్‌నగర్



సినీ నటుడు మహేష్‌బాబు ఫ్యాన్స్ జిల్లా కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా గోగర్ల ఆకాష్, గౌరవ సలహాదారుడుగా కాల్వల చైతన్య, జిల్లా కార్యదర్శిగా ఆయిల్ల ప్రేం, ఆర్గనైజర్లుగా రమాకాంత్, కార్తీక్, భాను, విజయ్, శ్రవణ్, శ్రీనివాస్, సందీప్, రవి, వెంకటేష్, కిషోర్, శ్రవణ్, ఆసిఫాబాద్ తాలూకా అధ్యక్షులుగా జిల్లపెల్లి సాయి, సిర్పూరు తాలూకా అధ్యక్షులుగా నిట్టూరి సురేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈర్ల సునీల్ కుమార్, తవుటి తిరుపతి, గోగర్ల శంకర్, రమేష్, రాజ్‌కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

గోడను కూల్చేసిన వ్యక్తిపై కేసు నమోదు

ఆదిలాబాద్‌టౌన్ : గోడను కూల్చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ ఎస్సై విష్ణు ప్రకాష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ పట్టణంలోని తిలక్‌నగర్‌లో నివాసముంటున్న రాజేశ్వరి తమ స్థలంలో భవనం నిర్మిస్తుండగా తుప్టేవర్ స్వప్నిల్ అనే వ్యక్తి గోడను కూల్చేసాడని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్వప్నిల్‌పై రాజేశ్వరి ఫిర్యాదు చేసింది. రాజేశ్వరి స్థలంలో భవనం నిర్మిస్తుండగా స్వప్నిల్ కొందరు వ్యక్తులతో కలిసి ఆదివారం మధ్యాహ్నం ఎవరులేని సమయంలో చొరబడి గోడను కూల్చేసి, బూతులు తిట్టినట్లు ఫిర్యాదు లో పేర్కొన్నారు. అలాగే చంపుతానని బెదిరించి, భయభ్రాంతులకు గురి చేసినట్లు పేర్కొన్నారు. తమ భవనానికి, తమకు ఎటువంటి హాని జరిగిన స్వప్నిల్ బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గోడను కూల్చివేసినందుకు రూ.లక్ష నష్టపరిహారం చెల్లించాలని, అలాగే బూతులు తిట్టి భయభ్రాంతులకు గురిచేసినందుకు స్వప్నిల్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు టూ టౌన్ ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

స.హ చట్టంపై ఎందుకింత కక్ష..?

- అధికారుల అవినీతిపై ప్రశ్నిస్తే సస్పెన్షన్ వేటు
- ఆరు నెలలు గడిచినా విచారణ చేపట్టని వైనం


ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రభుత్వ అజమాయిషీలోని సమాచారానికి అసలైన హక్కుదారులూ వారే..! అందుకే పార్లమెంటు, రాష్ట్రాల శాసనసభల నుంచి ప్రభుత్వ కార్యాలయాల వరకు ఇవ్వదగిన ఎటువంటి వివరాలనైనా భారతీయ పౌరులందరికీ అందించవచ్చునని సమాచార హక్కు(ఆర్టీఐ) చట్టం నిర్దేశిస్తోంది. దాన్ని గౌరవిస్తూ దస్త్రాలను ప్రజల ముందు ఉంచితే అధికార వ్యవహారాల మాటున సాగిపోయే అక్రమ బాగోతాలెన్నో బయటపడతాయని సర్కారీ సిబ్బందిలో అత్యధికులు దడదడలాడుతుంటారు. తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసమో, 'మామూలు జనానికి మేము చెప్పేదేమిటి' అన్న అహంకారంతోనో ఇప్పటికే స.హ. దరఖాస్తులకు వారు సక్రమంగా స్పందించకపోగా సహ చట్టం కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

సహ చట్టం కింద ఇప్పటికే 40 వేల దరఖాస్తులతో ప్రభుత్వ కార్యాలయాల సమాచారాన్ని సేకరించి, అందులోని తప్పిదాలను గుర్తించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా సుమారు రూ.20 కోట్ల నుండి రూ.30 కోట్ల వరకు ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడగలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, కాగజ్‌నగర్ వాసి మహ్మద్ అష్రఫ్. సహ చట్టం కార్యకర్తగా ప్రభుత్వం ఇతన్ని గుర్తించి ఇప్పటికే పలు జిల్లాలలో అధికారులకు ఇతనిచే సహ చట్టం గురించి శిక్షణలు కూడా ఇప్పించింది. కాని ప్రస్తుతం ఈ ఉపాధ్యాయుడు సస్పెన్షన్‌లో కొనసాగుతున్నాడు. కారణం జిల్లాలో జరిగిన అవినీతిపై ప్రశ్నించడమే ఇతని తప్పిదమైంది. గత సెప్టెంబర్‌లో రెండు జిల్లా కార్యాలయాలకు సమాచారం కోసం అష్రఫ్ సహ చట్టం ద్వారా దరఖాస్తు చేశాడు. సహజంగా ఇతను చేసిన దరఖాస్తుకు ఉన్నతాధికారులు స్పందించి దానిపై విచారణ చేపట్టాలి. కాని విచారణ చేపట్టకుండానే కండక్ట్ ఆఫ్ రూల్స్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడనే కారణంగా గత అక్టోబర్ 31న అష్రఫ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు డీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. అష్రఫ్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణకు డీఎండబ్ల్యూఓను విచారణాధికారిగా నియమించారు. కాని ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు విచారణ లేదు. నివేదిక లేదు. విచారణాధికారి ఇప్పటి వరకు నివేదిక ఇవ్వలేదని సాక్షాత్తు డీఈఓనే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. ఆరు నెలలు గడిచినా ఇప్పటి వరకు అష్రఫ్ సస్పెన్షన్‌లోనే కొనసాగుతున్నాడు. పైగా పదేళ్ల క్రితం నుండి సాగులో ఉన్న భూమిని ఆక్రమించాడని, తప్పుడు ధృవీకరణ పత్రాలతో లబ్ధి పొందుతున్నాడని ఫిర్యాదులు రాగా అతనిపై పలు పోలీసు స్టేషన్‌లలో కేసులు కూడా నమోదయ్యాయి.

రేషన్ బియ్యం అక్రమాలపై సహ చట్టం దరఖాస్తుకు స్పందించని అధికారులు

గత నెల సెప్టెంబర్‌లో జరిగిన రేషన్ బియ్యం కుంభకోణం అధికారవర్గాలలో చర్చనీయాంశంగా మారింది. ఈ కుంభకోణంలో ఇద్దరు అధికారులు సస్పెన్షన్‌కు గురవడమే కాకుండా జైలుకు కూడా వెళ్లి వచ్చారు. జిల్లాలో బియ్యం కుంభకోణం పెద్ద ఎత్తున జరుగుతందనే సమాచారంతో అష్రఫ్ ఏడాది క్రితం నుండి సహ చట్టం దరఖాస్తులు చేస్తూ వస్తున్నారు. అయినా అధికారులు ఏ దరఖాస్తుకు కూడా సమాచారం ఇవ్వలేదు. ఈ కుంభకోణం వెనుక జిల్లాలోని ఉన్నత స్థాయి అధికారి హస్తముందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆ అధికారే సహ చట్టం కార్యకర్త అష్రఫ్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బియ్యం కుంభకోణంపై విచారణకు కమిటీని వేసినా ఆ కమిటీ తూ తూ మంత్రంగానే విచారించి వదిలేసినట్లు సమాచారం. దీనితో ఈ కేసును సీఐడీకి అప్పగించాలనే యోచనలో జిల్లా కలెక్టర్ ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతిని ప్రశ్నిస్తే కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న తలెత్తుతోంది.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER(FAC), KB ASIFABAD.
Present: P. Ashok, M.Sc., M.Ed.

Rc.No.B6/1721/2022 Dt: 31-10-2022

Sub: - Public Services - Sri.Mohd.Ashraf, SA English, ZPSS Urdu, Asifabad working on deputation at ZPSS Sirpur-T - Suspension from services - Orders - Issued.

Ref: - 1. Endorsement of the District Collector, KB Asifabad, Dt.29.10.2022 on Complaint letter of DIEO, K.B.Asifabad Rc.No.269/A1/RTI/2022-23, Dt.29.10.2022
2. Endorsement of the District Collector, KB Asifabad, Dt.29.10.2022 on Complaint letter of DPRO, K.B.Asifabad Rc.No.16/A1/RTI/2022-23, Dt.29.10.2022
3. This Office Lr.Rc.No.1721/B6/2022-1, Dt.29.10.2022 (addressed to DIEO, KB Asifabad)
4. This Office Lr.Rc.No.1721/B6/2022-2, Dt.29.10.2022 (addressed to DPRO, KB Asifabad)
5. DPRO, KB Asifabad Lr.Rc.No.16/A1/RTI/2022-23, Dt: 29.10.2022
6. DIEO, KB Asifabad Lr.Rc.No.270/A1/RTI/2022-23, Dt.31.10.2022
7. Note orders of the District Collector, K.B.Asifabad, Dt.31.10.2022

-oOo-

Whereas it has been brought to the notice of the undersigned who is competent authority i.e., the District Educational Officer vide reference 1st & 6th read above that, Sri.Mohd.Ashraf, SA English, ZPSS Urdu, Asifabad working on deputation at ZPSS Sirpur-T has made false allegations against the District Intermediate Education Officer / Nodal Officer, Intermediate Education, K.B.Asifabad alleging that Rs.50lakhs fund was misappropriated during the Golden Jubilee Celebrations of the Govt. Junior College, Kagaznagar without any valid proof or evidence and circulated it in WhatsApp group and other social media groups and that posts became viral. As such, damaged the reputation of the District Level Officer & Govt. Servant without any fault on his spot. During the preliminary findings, it has observed that no fund sanctioned either from the Government or from higher authorities for golden jubilee celebrations, and it was purely conducted by some of the alumni students of the College with their own contribution to celebrate landmark year in establishment of college.

Whereas it has also came to the notice vide reference 2nd & 5th read above that allegations were made by Sri.Mohd.Ashraf, SA English, ZPSS Urdu, Asifabad working on deputation at ZPSS Sirpur-T against District Public Relation Officer, K.B.Asifabad that on publishing of an adverse news in print media dated.19.10.2022, Sri.Mohd.Ashraf, SA English, ZPSS Sirpur-T & RTI Activist circulated several postings in social media and in WhatsApp groups against the DPRO alleging that the District Collector, K.B.Asifabad has recommended to the Director, Press & Media, Hyderabad for initiation of action due to non receipt of his RTI Act, 2005 application in a blaming manner. Actually, the District Collector, K.B.Asifabad only forwarded a copy of complaint petition to the Higher Authorities vide Rc.No.A2/RTI/703/2022, Dt.11.10.2022 (published in print media) for taking further action. Consequent on which, the posts are became viral and damaged his reputation at district level without any proofs.

And whereas the undersigned being the competent authority (appointing authority) consider it is necessary to place Sri.Mohd.Ashraf, SA English, ZPSS Urdu, Asifabad working on deputation at ZPSS Sirpur-T under suspension pending enquiry.

Now, therefore, in exercise of the powers conferred by sub-rule (1) of Rule 8 of APCS (CCA) Rules 1991, the appointing authority hereby places the said Sri.Mohd.Ashraf, SA English, ZPSS Urdu, Asifabad working on deputation at ZPSS

కావాలనే ఇరికిస్తున్నారు

మహ్మద్ అష్రఫ్, సహ చట్టం కార్యకర్త

'జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలలో జరుగుతన్న అవినీతిని ఇప్పటికే సహ చట్టం ద్వారా బట్టబయలు చేశాను. జిల్లాలో అవినీతికి పాల్పడుతున్న ఇద్దరు అధికారులపై ఫిర్యాదు చేస్తే 48 గంటల్లో నన్ను సస్పెండ్ చేశారు. కాని నేను ఆధారాలతో సహ ఫిర్యాదు చేసిన అధికారులపై మాత్రం ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం నాకు సమన్యాయం జరగాలి.'

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

పట్టణంలోని అన్ని వార్డుల అభివృద్దే ప్రధాన ఎజెండాగా పనులు చేపడుతున్నామని, అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. తొమ్మిదో వార్డు పరిధిలోని దుర్గానగర్‌లో నూతనంగా ఏర్పడిన కాలనీకి దుర్గభవానినగర్ కాలనీగా పేరు పెట్టిన నేపథ్యంలో ఆదివారం ఆ కాలనీవాసులు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్‌ను స్థానికులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి పనులు, సమస్యల సాధనకు చేపట్టాల్సిన చర్యల గురించి కాలనీవాసులతో చర్చించారు. ఎమ్మెల్యే జోగురామన్న ప్రత్యేక చొరవతో పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్ అన్నారు. కాలనీ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

త్వరలో ముంపు గ్రామంలో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి సంబంధించి పునరావాసంపై త్వరితగిన చర్యలు తీసుకుంటామని సింగరేణి మందమర్రి ఏరియా ఏజీఎం మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దుబ్బగూడెంలో పునరావాసంపై రెవెన్యూ అధికారులు అర్హులైన జాబితాను ప్రచురించిన తర్వాత ఆర్‌అండ్‌ఆర్ బెన్ఫిట్స్ చెల్లించేందుకు, కేటాయించేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకుంటుందన్నారు. పెద్దనపల్లి శివారులో ఆర్‌అండ్‌ఆర్ సైట్లోని 32 ఎకరాల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి ఏప్రిల్ 5న టెండర్ వేయడం జరిగిందన్నారు. సైట్ అభివృద్ధి పనులు డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సరఫరా తదితర పనులు త్వరగా పూర్తి చేయాల్సిందిగా సివిల్ డిపార్ట్మెంట్, కాంట్రాక్టర్కు ఆదేశాలు జారీ చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో చదివిన 2002 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తరగతి గదిలో పూర్వ విద్యార్థులంతా కలిసి బాల్య బాల్య నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 3 నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సందడిగా గడిపారు. ప్రస్తుతం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్న కనక యాదవ రావు పూర్వ విద్యార్థి కావడంతో ఆయన సైతం సమ్మేళనంలో పాల్గొని సరదాగా గడిపారు. దుర్వ జల్పత్ రావు, చందు, చందన్, బలిరాం, ప్రవీన్, మెస్రం సోనేరావు, సాయి ప్రసాద్, శంకర్, సుభాష్, లక్ష్మణ్, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనక యాదవరావు మాట్లాడుతూ. తమ ఎదుగుదలలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఆనాడు కలిసి చదువుకున్న వారంతా ప్రస్తుతం అనేక రంగాల్లో రాణిస్తూ ఉన్నతంగా ఎదగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తమ బ్యాచ్ లో ఆర్థికంగా వెనకబడి ఉన్న వారిని ఆదుకుంటూ తోటి స్నేహితులకు సహాయపడతామని పేర్కొన్నారు.

మండల కేంద్రంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ



నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్‌లో ఆదివారం జిల్లా ఎంపీపీ ఫోరం అధ్యక్షుడు తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పథకాలతో భరోసా కేసీఆరే శ్రీరామరక్ష అంటూ ఎంపీడీఓ కార్యాలయం నుంచి పరిచయ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. మండలంలో ఎమ్మెల్యే యే కార్యక్రమాలు చేసిన, ఎంపీపీకి, గాని సర్పంచ్‌కి, ఎంపీటీసీ, నాయకులకు పార్టీ ఆదేశాలు ఇచ్చినప్పటికీ మాకు సమాచారం తెలపకుండానే సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. మాకు సమాచారం చెప్పిన చెప్పకపోయినా మేము పార్టీ కోసం ఎల్లవేళలా పనిచేస్తామని అన్నారు. అలాగే మరో వర్గంలో కొందరు దళితబంధు, డబుల్ బెడ్ రూమ్‌లో అవినీతిలు చేస్తూ పేదల నుంచి డబ్బులు వసూల్ చేయడంలో ముందున్నారని అన్నారు. పార్టీలో ఇలాంటి చీడపురుగులకు తరిమి తరిమి కొడతామన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ ప్రతిపక్ష పార్టీల గురించి ఎవరు మాట్లాడటం లేదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు బండారు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కదం ప్రశాంత్, ఎంపీటీసీలు జుగాధిరావు, సర్పంచ్‌లు కడప విజయ్, బాబు సింగ్, అడే రమేష్, పేందూర్ లింగు, దేవేందర్, నాయకులు రాజేశ్వర్, మహిపాల్, రోహిదాస్, సురేష్, దారవత్ రమేష్, భీమ్‌రావు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రమైన ముథోల్ లో సోమవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ను నిర్వహించనున్నట్లు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్ ఒక ప్రకటన లో తెలిపారు. ముథోల్ లో ని డీలక్స్ పంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటల కు జరిగేఆత్మీయ సమ్మేళనం కు మండలంలోని భీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులను అధిక సంఖ్యలో హాజరై విజవంతం చేయాలని కోరారు.

రాంజీగోండ్ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

స్వాతంత్ర్య సమర యోధుడు మర్సుకొల రాంజీగోండు వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి.వెంకటనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం రాంజీగోండు 163వ వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ముందు ఉన్న రాంజీ గోండు స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ చరిత్రలోనే గొప్ప పోరాట యోధుడు రాంజీగోండ్ అని అన్నారు. దేశంలో 1857 సిపాయిల తిరుగుబాటు మొదలు కాక ముందే నిర్మల్ జిల్లా కొండల్లో అన్యాయాలకు వ్యతిరేకంగా రాంజీగోండ్ పోరాడారని గుర్తు చేశారు. ఏప్రిల్ 9న బ్రిటిష్, నైజాంతో జరిగిన పోరులో గోండు రాజ్యరక్షణ కోసం రాంజీగోండుతో సహా సుమారు వెయ్యి మందిని నిర్మల్ ప్రాంతంలోని ఎల్లపల్లికి వెళ్లే చెరువు కట్ట వద్ద ఊడల మర్రికి ఉరితీసిన ఘన చరిత్ర స్వాతంత్ర్య పోరాటంలో ఎక్కడా కనిపించదని వివరించారు. ఆదివాసీ పోరాట యోధుల ఘన చరిత్రను దేశం అణిచి వేసిందని వాపోయారు. ఆదివాసుల చరిత్రని చాటి చెప్పకపోవడం ఆదివాసుల అణిచివేతకు నిదర్శనమని అన్నారు. వెయ్యి మంది గోండుల ఉరికొయ్యల ఆర్తనాధాలను ప్రభుత్వాలు నేటికీ గుర్తించక పోవడం శోచనీయమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాంజీ గోండు చరిత్రని బాహ్య ప్రపంచానికి తెలిసేలా వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాంజీగోండు చరిత్రని పాఠ్య పుస్తకంలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి, పీవైఎల్ నాయకులు గణేష్, ఆనంద్ పాల్గొన్నారు.

పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఆసిఫాబాద్ ఎస్పీ సురేష్ కుమార్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పండగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖలో పనిచేస్తున్న మైనారిటీ పోలీసులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాలతో పండుగ జరుపుకునేలా ప్రభుత్వం తరపున పోలీసుల తరపున అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పండగలు మతసామరస్యానికి ప్రతీకలని చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగలు జరుపుకోవాలన్నారు. రంజాన్ మాసంలో కొనసాగించిన నియమనిష్టలు నిరంతరం సాగించాలన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని మైనారిటీలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ అచ్చేశ్వరరావు ఏఆర్ ఏఎస్పీ భీంరావు, ఆసిఫాబాద్ డీఎస్పి శ్రీనివాస్, కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ పాల్గొన్నారు.

తాపీ మేస్త్రీలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఖానాపూర్



తాపీ మేస్త్రీలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందర్ అన్నారు. ఆదివారం తెలంగాణ భవన నిర్మాణ రంగా సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాపీ మేస్త్రీలు ప్రతి ఒక్కరూ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అలాగే

ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసినటువంటి తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షులు కడుకుంట్ల రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రీల సంఘం సభ్యులు, డాక్టర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నీటీ సమస్యను తీర్చేందుకు కౌన్సిలర్ చొరవ

- సొంత ఖర్చులతో బోరు



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

పలుమార్లు నీటి సమస్యను తీర్చాలని మున్సిపల్ అధికారులకు విన్నవించిన సమస్యను పట్టించుకోక పోవడంతో పట్టణంలోని ఐదో వార్డు కౌన్సిలర్ పరిమి లతాసురేష్ ఆదివారం సొంత ఖర్చులతో వార్డులో బోరు వేయించి, సమస్యను పరిష్కంచారు. పట్టణంలోని ఇంద్రానగర్ ఎస్సీకాలనీలో తాగునీరు సరిగా అందక ఇబ్బంది పడుతున్న క్రమంలో ఆ వార్డు కౌన్సిలర్ పరిమి లతాసురేష్ తమ సొంత డబ్బులు వెచ్చించి బోర్ వేయించారు. ఈమేరకు ఆదివారం బోర్ బండిని రప్పించి, వార్డు ప్రజలు సూచించిన స్థలంలో వేయించారు. తమ వార్డులో నీటి మస్యను తీర్చాలని మున్సిపల్ కమీషనర్, చైర్మెన్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో తామే సొంత ఖర్చులతో బోర్ వేయించినట్టు కౌన్సిలర్ తెలిపారు. డబ్బులు ఖర్చవుతాయని భావిస్తే వార్డు ప్రజలకు దాహార్తిని తీర్చేదెవరని అన్నారు. వార్డు ప్రజల సమస్యలను తీర్చడంలో కౌన్సిలర్‌గా తాను భాద్యత తీసుకోకతప్పదని తెలిపారు. ఈ క్రమంలో కౌన్సిలర్ పరిమి లతసురేష్ ను వార్డు ప్రజలు అభినంధించారు.

ఓసీల్లోని పేదల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఓసీల్లోని పేదల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని టీఎన్జీఓ సంఘ భవనంలో నిర్వహించిన జిల్లా ఓసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా జనగం సంతోష్, క్యాతం శివప్రసాద్‌రెడ్డిలతో పాటు మిగిలిన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ సంఘం నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఓసీలలో ఉన్న పేదల సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని భరోసా కల్పించారు. ఓసీల సంక్షేమం కోసం పూర్తి సహకారం తమ ప్రభుత్వం నుంచి కూడా ఉంటుందని స్పష్టం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షులు జనగం సంతోష్ మాట్లాడుతూ హక్కుల సాధనే ధ్యేయంగా సంఘం తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవం కోసమే నూతన అంబేద్కర్ భవనం ఏర్పాటు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

దళితుల ఆత్మ గౌరవాన్ని రెట్టింపు చేసేలా పట్టణంలో నూతన అంబేద్కర్ భవనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ తెలిపారు. ఆదివారం స్థానిక కైలాస్‌నగర్‌లో నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నూతన భవన నిర్మాణం తుది దశలో ఉండగా అతి త్వరలోనే ఎమ్మెల్యే జోగురామన్న చేతుల మీదుగా భవనాన్ని ప్రారంబించనున్నామని తెలిపారు. పనులను పర్యవేక్షించి సంబంధిత అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న సెక్రటరియేట్‌కు సీఎం కేసీఆర్ ఇటీవల అంబేద్కర్ పేరును పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. దళితులు అన్ని రంగాల్లో రాణించేలా సీఎం కేసీఆర్ బృహత్ పథకాలకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. పట్టణంలో సైతం అన్ని హంగులతో కూడిన బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తయిందని త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా భవన ప్రారంభోత్సవం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, కోఆప్షన్ సభ్యులు ఇజ్జగిరి సంజయ్, నాయకులు గోలి శంకర్, నర్సాగౌడ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి పాట విడుదల

నవతెలంగాణ-ఖానాపూర్



ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సూర్జాపూర్ గ్రామానికి చెందిన బొమ్మెన రాకేష్ నిర్మించిన జైభీం పాటను ఆదివారం ఎమ్మెల్యే రేఖ నాయక్ ఆమె నివాసంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాకేష్, టీం సభ్యులను అభినందించారు. అనంతరం సూర్జాపూర్ గ్రామానికి చెందిన పోశన్నకు రూ.44 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిదులు నాయకులు పాల్గొన్నారు.

ఇండ్లలోకి మురుగునీరు కథనానికి స్పందన

నవతెలంగాణ-ఖానాపూర్



ఇండ్లలోకి మురుగునీరు అనే కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు ఆదివారం డ్రైనేజీలు శుభ్రం చేయించారు. ఇండ్లలోకి మురికి నీరు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు నవతెలంగాణకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నూతన డ్రైనేజీ సైతం నిర్మించాలని, దీంతో శాశ్వతంగా డ్రైనేజీ పూడికల సమస్య తీరుతుందని పేర్కొన్నారు.

ఘనంగా రాంజీ గోండ్ 163వ వర్ధంతి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మర్సుకొల రాంజీ గోండ్ 163వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ సంఘాల నాయకులు రాంజీ గోండు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. టీఏజీఎస్ మండల కార్యదర్శి ఉయిక విష్ణు మాట్లాడుతూ రాంజీ గోండు, బ్రిటిష్ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడారు. ఆదివాసీ హక్కులకై అలుపెరిగిన పోరాటం చేశారని గుర్తు చేశారు. రాంజీ గోండు స్ఫూర్తితో ఆదివాసులందరూ ఐక్యంగా ఉండి ఆదివాసీ హక్కుల సాధనకై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెందూర్ కృష్ణ, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి పుర్క బాపురావు, తుడుం దెబ్బ ఉపాధ్యక్షుడు గేడం భారత్, గ్రామపటేల్ మడవి ఇంద్రు, చహకటి నాగోరావు, సీడం లచ్చు, కుర్సెంగ శ్రీకాంత్, కుడ్మెత గొద్రు పాల్గొన్నారు.

సిరికొండ సమస్యల కొండ..!

- సొంత భవనాలకు నోచుకోని ప్రభుత్వ కార్యాలయాలు
- ముందుకు సాగని రోడ్ల నిర్మాణాలు
- 30 పడకల ఆస్పత్రి కల నెరవేరేనా



మండల విద్యావనరుల కేంద్రం భవనంలో కొనసాగుతున్న ఎంపీడీఓ కార్యాలయం



పశువైద్య శాల భవనంలో కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయం

నవతెలంగాణ-సిరికొండ

ఇంద్రవెల్లి, ఇచ్చోడ మండలాల పరిధిలోని మారుమూల గ్రామాలను కలిపి సిరికొండను కొత్త మండలంగా ఏర్పాటు చేశారు. దాదాపు 56 గ్రామాలకు పైగా పాత ఏడు గ్రామపంచాయతీలతో కలిపి ఏర్పాటు చేసిన ఈ మండలంలో మరో 12 కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. మొత్తం 19 గ్రామ పంచాయతీలతో మండలానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మండలం ఏర్పడి ఏడు సంవత్సరాలు గడిచినప్పటికీ, కానీ మండలంలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

సొంత భవనాలకు నోచుకోని ప్రభుత్వ కార్యాలయాలు...

మండలం ఏర్పడి ఏడు సంవత్సరాలు గడిచిన ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా సొంత భవనానికి నోచుకోలేదని, తాత్కాలికంగా తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనంలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రం లేదు. అప్పుడప్పుడు వైద్య సిబ్బంది స్థానిక గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్నారు. గ్రామీణ పశు వైద్యశాల భవనంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. పశు వైద్యశాల లేక ప్రస్తుతం సిబ్బంది ఒక అద్దె భవనంలో విధులు నిర్వహిస్తున్నారు. మిగతా ప్రభుత్వ కార్యాలయాలు ఏ ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. మండల వ్యవసాయ అధికారి కార్యాలయం, ఐకేపీ మండల కార్యాలయం, తాత్కాలికంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి నూతన భవనాలు మంజూరు చేసి ప్రారంభించాలని మండల వాసులు కోరుతున్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయం కొనసాగుతోంది. అధికారులు సొంతభవనాలకు నోచుకోని కార్యాలయాల్లో అరకొర వసతులతో తమ విధులను నెట్టుకొస్తున్నారు.

ముందుకు సాగని రోడ్ల నిర్మాణాలు...

మండలంలోని అనేక గ్రామాలకు తారు రోడ్డు మంజూరయ్యాయి. మాజీ ఎంపీ నగేష్, బోథ్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపురావు, రేఖ నాయక్ లతో కలిసి మండలంలో విస్తృతంగా పర్యటించి, దాదాపు రూ.44 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు అప్పట్లో శంకుస్థాపనలు చేశారు. సిరికొండ నుంచి వాయిపేట్, సిరికొండ రోడ్డు నుంచి ధర్మసాగర్, లచ్చింపూర్(బి), తిమ్మాపూర్, రిమ్మ, తుమ్మల్ పాడ్ గ్రామాలతో పాటు సిరిచెల్మ నుంచి చిన్న గోధుమల్ల, నేరడిగొండ (జి), నేరడిగొండ(కె), కుంటగూడ గ్రామాల వరకు బీటీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. శంకు స్థాపన చేసి ఎండ్లు గడుస్తున్న ఇంకా రోడ్ల పనులు ప్రారంభం కాకాపోడంతో ప్రజలు ప్రజాప్రతినిధుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

30 పడకల ఆస్పత్రి కల నెరవేరేనా..

మండలకేంద్రానికి ఒక పీహెచ్‌సీ ఉండాలని మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలి. కాని ఇక్కడ పీహెచ్‌సీ లేకపోవడంతో వైద్య సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానికులు విజ్ఞప్తి చేసినప్పటికి అవి అపరిష్కృతంగానే ఉన్నాయని ఆరోపిస్తున్నారు. ఈ మేరకు సిరికొండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని అప్పటి ఎంపీ నగేష్ హామీ ఇవ్వగా, సిరికొండలో 30 పడగల ఆస్పత్రి ఏర్పాటుకు కృషి చేస్తానని గత ఎన్నికల ప్రచారంలో భాగంగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హామీ ఇచ్చి మరిచారని పలువురు పేర్కొన్నారు. కనీసం ఇప్పుడైనా ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



హెల్త్ సబ్ సెంటర్‌లో కొనసాగుతున్న పోలీస్ స్టేషన్



రోడ్డు నిర్మానానికి శంకుస్థాపన చేసిన నాయకులు(ఫైల్)

త్వరలోనే ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తాం..

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



సిరికొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేశాం. కొత్త మండలం చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తాను. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలని సంబంధిత ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు ఇటీవల కలిసి విన్నవించాను. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే నూతన ఆస్పత్రిని మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలో నెలకొన్న సమస్యలను విడతల వారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిని ఏర్పాటు చేయాలి

పెందూర్ అనిల్ కుమార్ రిమ్మ సర్పంచ్



మండలంలో అధిక శాతం గిరిజనులే ఉన్నారు. ఏవైనా అనారోగ్య సమస్యలుంటే మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు వెళ్లాల్సి వస్తోంది. తప్పని పరిస్థితుల్లో ప్రయివేటులో వైద్యం చేసుకుంటున్నాం. అధిక శాతం నిరుపేద కుటుంబాలకు చెందిన వారే ఉన్నాం. ప్రభుత్వం మండల కేంద్రంలో ఆస్పత్రిని ఏర్పాటు చేసి నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాం.

ఎండ నుంచి రక్షణనిస్తున్న హరిత హారం మొక్కలు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

మండలంలోని పొట్టపెల్లి(కె) నుండి మండల కేంద్రానికి వెళ్లే మార్గంలో రహదారికి ఇరువైపులా హరితహారంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగి, దారిన వెళ్తున్న ప్రయాణికులకు ఎండ నుండి రక్షణనిస్తూ చల్లటి గాలితో ఆహ్లాదాన్ని పంచుతున్నాయని అటుగా వెళ్తున్న ప్రయాణికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఐదు సంవత్సరాలుగా పంచాయతీ పరిధిలో చెట్లను కాపాడుతూ రక్షణ చర్యలు చేపట్టడంతో మండు వేసవిలో చల్లని నీడను ఇస్తున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

టైగర్ ఆలే నరేంద్ర సేవలు మరువలేనివి : బీజేపీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టైగర్ ఆలే నరేంద్ర చేసిన కృషి మరువలేనిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి అన్నారు. ఆదివారం ఆలే నరేంద్ర వర్ధంతి కార్యక్రమాన్ని ఆమె కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ తెలంగాణవాది గొప్ప రాజకీయవేత్త అని అన్నారు. అలాంటి మహానుభావుడి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం సరికాదని అన్నారు.

ఇంద్రాదేవికి ఆదివాసుల పూజలు

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

చైత్ర మాసంలో ఆదివాసుల ఆరాధ్యదైవం ఇంద్రాదేవికి వాల్గొండ గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా బండేనక బండి కట్టి గ్రామస్తులంతా ఏకమై కుటుంబ సభ్యులతో, పిల్ల పాపలతో మండలకేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకున్నారు. అక్కడ దేవికి ఇష్టమైన గారెలు, కోళ్ల బలులతో నైవేద్యాన్ని సమర్పించారు. పూజలు సమయములో తమ కుటుంబానికి, పాడి పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా కాపాడాలని మొక్కులు తీర్చుకున్నారు. ఈ పోచమ్మ పూజల్లో సర్పంచ్ కినక జుగాది రావ్, పటేల్ లచ్చు, మాన్ పటేల్, దేవారి సంభు పటేల్ పాల్గొన్నారు.

కళాశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ ప్రోగ్రాం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో గురువారం నుండి ప్రారంభమైన ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపీనెస్ ప్రోగ్రాం నాలుగురోజుల పాటు సాగి ఆదివారం ముగిసింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురువులు ఓంప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు వామప్, ధ్యానము, సుదర్శన క్రియ, యోగ నిద్ర వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. వీటివల్ల విద్యార్థులకు జీవితం పట్ల, చదువు పట్ల, శ్రద్ధ ఆసక్తి కలిగి ఉండటం, ప్రశాంతతను పొందడం, మానసిక రుగ్మతలను దరిచేరకుండా చూసుకోవడం వంటివి అలవడి యువత దృఢంగా తయారవుతారనికి తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిత, జూనియర్ అసిస్టెంట్ వనిత, విద్యార్థులు ఉన్నారు.

త్వరలో రిమ్స్‌లో నాణ్యమైన వైద్య సేవలు

- సూపర్ స్పెషాలిటీ 16 మంది డాక్టర్ల

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి త్వరలో వివిధ విభాగాలకు సంబంధించిన 16 మంది డాక్టర్లు రానున్నారని ఆదివారం రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పెరుగుతున్న పేషెంట్లకు అనుగుణంగా జిల్లా ప్రభుత్వ మెడికల్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ స్పెషాలిటీ డాక్టర్లదని తెలిపారు. వివిధ డిపార్ట్‌మెంట్లలో 16 మంది సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు సేవలు అందిస్తారని తెలిపారు. డాక్టర్ల నియామకంతో పేదలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. నాణ్యమైన వైద్యం కోసం మహానగరాలకు పోయే రోజుల నుండి ఇప్పుడు జిల్లాలోనే ఒక మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపైన నమ్మకం గణనీయంగా పెరిగిందని డైరెక్టర్ ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మీ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

పేదింటి ఆడపిల్లలకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ పథకం వరమని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా శ్యామ్ నాయక్ అన్నారు. ఆమె ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో 30 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళల కోసం ఎక్కడ లేని పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. మహిళలు ప్రసూతి కాగానే కేసీఆర్ కిట్‌తో పాటు ఆడబిడ్డ పుట్టగానే రూ.13 వేలు, మగబిడ్డ రూ.12 వేలను అందజేస్తుందన్నారు. ఇపుడేమో తెలంగాణ పథకాలను బీఆర్ఎస్ పార్టీ ఆశీర్వాదంతో దేశమంతటా అమలు చేయడమే సీఎం కేసీఆర్ ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తున్న 'బలగం'

- రాజూరా గ్రామంలో ప్రదర్శన



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

కుటుంబ బంధాలు, మానవ సంబంధాలు కలుపడంలో 'బలగం' సినిమా ఎంతో దోహదకారిగా నిలుస్తోందని సర్పంచ్ చిన్నం లావణ్య రవీందర్ అన్నారు. శనివారం రాత్రి రాజురా గ్రామంలో సినిమాను ప్రదర్శించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గతంలో ఎప్పుడో చిన్నప్పుడు గ్రామాల్లో వీదినాటకాలు, బుర్రకథలు, ఒగ్గుకతలు ఉన్న సమయంలో గ్రామప్రజలంతా ఒకచోటికి చేరి చూసేవారని అన్నారు. కాలక్రమేనా సినిమాలు, టెలీవిజన్, సెల్ ఫోన్లతో ఎవరింటికి వారే పరిమితమయ్యారని అన్నారు. ఇలాంటి సమయంలో అతి తక్కువ ఖర్చుతో తీసిన 'బలగం' సినిమా గ్రామాల్లో ప్రొజెక్టర్ విధానంలో ప్రదర్శించటం గొప్పవిషయమని అన్నారు. గ్రామస్తులంతా ఒకేచోట చేరి సినిమాను చూడటం ఒకఎత్తయితే.. చిన్నా, పెద్ద, కులం, మతం అనే తారతమ్యాలు లేకుండా ఊరంతా ఒకచోట కలిసి చూడటం పల్లెజనాలకు అనుభూతిని కలిగిస్తోందని అన్నారు. సినిమా పేరుతో ఊరి ప్రజలంతా ఒకచోట కలిసి పాతజ్ఞాపకాలను గుర్తుచేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య రవీందర్‌ను గ్రామస్తులు సన్మానించారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-బాసర

మండల కేంద్రంలోని డా.బీఆర్ అంబేద్కర్ కాలనీలోని మారెమ్మ ఆలయం వద్ద ఆదివారం సీసీ రోడ్డు పనులకు సర్పంచ్ లక్ష్మణ్‌రావు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మండల కేంద్రంలోని ప్రతి కాలనీలలో సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయని అన్నారు. వీరి వెంట డా. బీఆర్ అంబేద్కర్ సంఘం సభ్యులు పద్మారావు, రాజు, సాయి పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి



నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు, ప్రజలు, మూడోసారి ఓటు వేసి దీవించాలని, అలాగే కార్యకర్తలు పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని జెడ్పీ చైర్మెన్లు జనార్ధన్ రాథోడ్, కోవా లక్ష్మి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, జోగు రామన్న, అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముందుగా రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వచ్చినప్పటి నుండి మండలం గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బీజేపీ, కాంగ్రెస్, పార్టీకి ఓట్లు వేసి మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లో ప్రచారం చేయలని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు సంక్షేమ ఫలాలు ఎప్పటికప్పుడు ప్రజల దృష్టికి తీసుకెళ్తు ప్రజలలో మమేకమై ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గొడం నగేష్, డీసీసీబీ చైర్మెన్ భోజారెడ్డి, ఎంపీపీ కనక మోతుబాయి, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావ్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యునూస్ అక్బాని, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తొడసం నాగోరావ్, పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ ఆడే సురేష్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు ఇంతియాజ్ లాలా, నాయకురాలు సుమన్ బాయి, దళిత సంఘాల నాయకులు నర్సింగ్ మోరే, ఉద్ధవ్ కాంబ్లే, మాజీ జెడ్పీటీసీ రూపావతి పుష్కర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు రూపదేవ్, మాజీ ఎంపీటీసీ రమేష్ రాథోడ్, మండలంలోని 23 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి ఇప్పించి న్యాయం చేయండి

- ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి రిలే దీక్ష



నవతెలంగాణ-నిర్మల్

లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో గత 33 సంవత్సరాలుగా 5 ఎకరాలు సాగు చేస్తున్న భూమిని గ్రామ వీడీసీ సభ్యులు, సర్పంచ్ అక్రమంగా కబ్జా చేశారని నిరసిస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్ష ఆదివారంతో 14వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో బాధిత రైతు కొబ్బనోళ్ళ గంగన్న కోడలు హర్షిత తమ ఇద్దరు చిన్న పిల్లలతో కలిసి ఒంటరిగా దీక్షలో కూర్చుంది. దీంతో అందరి మనసు కలిచివేసింది. ఇంత ఎండలో ఇద్దరు చిన్నారులతో దీక్షలో కూర్చోవడం ఏమని, ఎంత కష్టమొచ్చిందని, ఆలోచింపజేసింది. విషయానికి వస్తే బాధిత రైతు కొబ్బనోళ్ల గంగన్న పెద్ద కుమారుడు కొబ్బనోళ్ల రవి, గతంలో మృతి చెందాడు. భార్య హర్షిత ఇద్దరు పిల్లలు నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు నా భర్త చనిపోయాడు. నాకు ఇద్దరు చిన్నపిల్లలు మా భర్త వాళ్ల ముగ్గురు అన్నదమ్ములు మా అత్తమామ ఉన్నారు. మా కుటుంబానికి జీవనాధారం ఈ ఐదు ఎకరాల భూమి అని అన్నారు. 33 సంవత్సరాలుగా ఈ భూమిని సాగు చేసుకుని మా కుటుంబం అంతా బతుకుతున్నామని అన్నారు. పట్టా ఉందని అన్నారు. ఈ భూమిని అబ్దుల్లాపూర్ వీడీసీ, సర్పంచ్ కలిసి కబ్జా చేయడంతో మేము జీవనాధారం కోల్పోయామని అన్నారు. మాకు తినడానికి సరిగా తిండి లేదని అన్నారు. మా కుటుంబం ఎట్లా బతికేదని ప్రశ్నించారు. ఈ భూమి లేకపోతే మేమేం ఎలా బతకాలని అన్నారు. గ్రామాలలో గూండాయిజం చెలాయిస్తున్న వీడీసీపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మేము 14 రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నామని ఇప్పటి వరకు అధికారులు స్పందించడం లేదని అన్నారు. పోలీసు అధికారులు మా భూమి గుంజుకున్న వాళ్లపై ఎందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం లేదని అన్నారు. మా బాధను ఎవరికి చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న భూమిని ఈ విధంగా అక్రమంగా కబ్జా చేయడం సరైంది కాదని అన్నారు. లోకేశ్వరం తహసీల్దార్ అబ్దుల్లాపూర్ వాసులకు కొమ్ము కాస్తున్నారని అన్నారు. మా భూమిలోకి మేము వెళ్తే మమ్మల్ని బెదిరించారని అన్నారు. అన్ని వీడియోలు మా దగ్గర రికార్డుగా ఉన్నాయని అన్నారు. మా భూమి మాకు ఇచ్చేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. సోమవారం నుంచి కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక ధర్నా నిర్వహిస్తామని అన్నారు. మా సమస్యను పరిష్కరించేంతవరకు కలెక్టర్ ఆఫీసును వదిలి వెళ్ళేది లేదని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

మారుమూల గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం

- ఎమ్మెల్యే అజ్మీరా రేఖ నాయక్

నవతెలంగాణ-ఉట్నూర్



ప్రభుత్వం మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్డు సౌకర్యాలు ఉండాలని లక్ష్యంతో ఏజెన్సీలోని ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని శంకర్ నాయక్ తండ నుంచి నిలగొంది గ్రామాల వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణాలు చేపట్టిందని అన్నారు. రోడ్డులేని గ్రామాలు ఉండకూడదని ఉద్యేశంతో సీఎం కేసీఆర్ దశల వారిగా రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన నిధులను మంజూరు చేస్తున్నారని అన్నారు. ఏజెన్సీలోని కొన్ని గ్రామాలకు, తండాలకు రోడ్డు నిర్మాణాల కోసం ఫారెస్ట్ అనుమతుల పేరుతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జాదవ్ శ్రీరాం, మండల ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

అనాదాశ్రమంలో చిన్నారులకు అన్నదానం

నవతెలంగాణ-భీమారం



ఈస్టర్ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని పోలంపల్లి గ్రామంలోని వర్డ్స్‌వర్ అనాథ ఆశ్రమ విద్యార్థులకు ఆదివారం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. మండలనికి చెందిన బండ ప్రమీల-సుఖదేవ్ సింగ్ దంపతుల అందించిన సాయంతో రైతు హక్కుల సాధన సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కట్కూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆశ్రమంలో ఉన్న పిల్లందరికి బోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాలో స్థిరపడిన ఈ దంపతుల క్రైస్తవులకు అతి ముఖ్యమైన పండుగలో ఒకటి ఈస్ట్ పండుగ సందర్భంగా అనాథ పిల్లలకు సేవ చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు.

14న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-కోటపల్లి



మండలంలోని లింగన్నపేట గ్రామంలో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నట్టు సన్నిహిత ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులు దగామ వలిహైదర్, గోమసా రాజబాపు తెలిపారు. ఆదివారం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి అంబేద్కర్ విగ్రహం ప్రతిష్ట చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యావంతులు, అంబేద్కర్ వాదులు, మేదావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

12న రౌండ్ టేబుల్ సమావేశం

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఐకేపీ విఓఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 12వ తేదీన నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాజేందర్ కోరారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విఓఏలను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మరిన్ని సమస్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 17 నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మెకు సన్నాహకంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా కోశాధికారి సునీత, మండల అధ్యక్ష, కార్యదర్శులు బుద్ధ రమ, రమేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని తాళ్ళపేట్ మామిడిపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి ప్రత్యూషకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయిన చెక్కును మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ ఆదివారం అందజేశారు. బాధితులు ఇటీవలే వివిధ కారణాలతో శస్త్ర చికిత్సలు చేయించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అజయ్‌కి రూ.24వేల మంజూరు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితురాలు శాస్త్ర చికిత్స చేసుకోగా ఆమెది బీద కుటుంబం కావడంతో స్థానిక నాయకులు శాసనసభ్యులు దివాకర్ రావు దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరు అయినట్టు తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు మ్యాడ దయాకర్, కంది రవి పాల్గొన్నారు.

నేటి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విశ్రాంత ఉద్యోగులు, పెన్షన్ దారుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో నేడు కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరుణగౌడ్ కోరారు. జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవడం లేదన్నారు. అఖిలభారత పెన్షన్ దారుల ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర యూనిట్, పెన్షన్ దారుల సంయుక్త కార్యాచరణ సమితి పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సదానందం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మండలంలోని బురుగుడ ప్రభుత్వ పాఠశాలలో 1994-95 సంవత్సరం 7వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా కేంద్రంలోని తాటియా గార్డెన్ లో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. 28 సంవత్సరల తరవాత వారందరు కలుసోకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. జీవితంలో వారి అనుభవాలను వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు సత్యనారాయణ స్వామిని శాలువతో, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. అనంతరం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన తోటి మిత్రుడు మధుకర్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడప సతీష్, రాజన్న, యేషయ్య, కోటేశ్వరరావు, రమేష్, తిరుపతి, నారాయణ, కృష్ణమూర్తి, వెంకటేష్ పాల్గొన్నారు.

రేపు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సేలక్షన్స్

నవతెలంగాణ ఆసిఫాబాద్

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోట్నాక విజయ్, సట్ల శంకర్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 16 సంవత్సరాల పైబడి 20 సంవత్సరాలలోపు ఉన్న బాల, బాలికలు క్రీడాకారులు అర్హులని, ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఈనెల 15, 16వ తేదీలలో జవహర్‌లాల్ స్టేడియం హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే ఆసక్తిగల క్రీడాకారులు ఉదయం 8 గంటలకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో రిపోర్ట్ చేయాలని, ఇతర వివరాలకు విద్యాసాగర్ 8008090626 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

వామపక్షాల ఐక్యతే దేశానికి రక్ష

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న



నవతెలంగాణ-కాగజ్‌నగర్

వామపక్షాల ఐక్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కూశన రాజన్న అన్నారు. హైద్రాబాద్‌లో నిర్వహించే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల సమావేశానికి ఆదివారం కాగజ్‌నగర్ నుంచి వామపక్షాల నేతలు బయల్దేరి వెళ్లారు. ఉదయం భాగ్యనగర్ రైలుకు వీరంతా పయనమయ్యారు. ఈ సందర్భంగా కూశన రాజన్న మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతానికి అనుకూలంగా పాలన కొనసాగిస్తోందని అన్నారు. ఈ తరుణంలో బీజేపీని గద్దె దించాలంటే వామపక్షాల ఐక్యత అనివార్యమని అన్నారు. హైద్రాబాద్ బయల్దేరి వెళ్లిన వారిలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్‌కుమార్, జె రాజేందర్, అంబాల ఓదేలు, వివిధ మండలాల నాయకులు నల్లి దామోదర్, శ్యాగం కమల, ఊట్ల రవి ఉన్నారు.

జన్నారం : కేంద్రంలో అంధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కనికరం అశోక్, నాయకులు కూకటికారి బుచ్చయ్య అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించే వామపక్ష పార్టీల సమావేశానికి మండల నాయకులు తరళివెల్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ మోడీ ప్రభుత్వం పేదలను వంచిస్తుందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు కుయుక్తులు పన్నుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగుర్ల లింగన్న, మగ్గిడి జయ పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన సీపీఐ(ఎం), సీపీఐల ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర సమావేశానికి జిల్లా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ మాట్లాడుతూ వామపక్షాల ఐక్యతే దేశానికి రక్ష అన్నారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న బిజేపీ ఆర్ఎస్ఎస్ సిద్ధాంతానికి అనుగునంగా పాలన కొనసాగిస్తూ, మతోన్మాదాన్ని, ప్రజల మధ్యలో వైషమ్యాలను పెంచుతుందని అన్నారు. దేశ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆధానిలకు దోచి పెడుతున్నారని అన్నారు. కోట్ల మంది ప్రజలకు ఇచ్చే రాయితీలు కానీ, ఉపాధి అవకాశాలు కొద్ది మందికి ఇచ్చే రాయితీలు చాలా ఎక్కువ అని దాని ఫలితంగా నే ఈ రోజు అంబానీ ఆసియాలోనే నంబర్ వన్ ధనవంతుడిగా ఎదిగడాని అన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి ఆదాని పేరు ఎవరికి తెలియదు కానీ నేడు ఇన్ని ఆస్తులు ఎలా కూడా పెట్టాడో ఆలోచించాలని సూచించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజ, కార్యదర్శి కె.నారాయణలు తెలిపారు.





సింగరేణి భూ నిర్వాసితులను విడుదల చేయాలి

- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి
- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అజ్మీర ఆత్మారాం నాయక్



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి భూ నిర్వాసిత కుటుంబసభ్యులను వెంటనే విడుదల చేసి అక్రమ కేసులు ఎత్తివేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అజ్మీర ఆత్మారాం నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి ఏరియా గోలేటి గ్రూప్ ఆఫ్ మైన్స్ సింగరేణిలో భూములు కోల్పోయిన పీడీఎఫ్ నిర్వాసితులకు కాకుండా జీఆర్ఎస్ ఓటీ కాంట్రాక్టర్ ఆంధ్ర వారికి, ఇతర రాష్ట్రాల వారికి, బీఆర్ఎస్ నాయకులు సూచించిన వారికి మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారన్నారు. సింగరేణి నిర్వాసిత ప్రభావిత ప్రాంత 35 మంది మహిళలు, గర్భిణీలు, నిరుద్యోగులను కొట్టి, వారిని గాయపరిచి యాజమాన్యం, పోలీసులు అక్రమ కేసులు బనాయించడం హేయమైన చర్యల అన్నారు. ఇలాంటి చర్యలతో నిర్వాసిత కుటుంబసభ్యుల పిల్లలు, కుటుంబాలు మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాజమాన్యం నిర్వాసితులకు వెంటనే వంద శాతం ఉద్యోగాలు నిర్వాసిత ప్రాంత ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై.కృష్ణకుమారి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుల్బం చక్రపాణి, అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి, బెల్లంపల్లి ప్రబారి అన్నపూర్ణ సుదర్శన్‌గౌడ్, కైరిగూడ సర్పంచ్ అజ్మీర సంద్యారాణి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ విజయ, బీజేపీ మండలాధ్యక్షుడు గోలెం తిరుపతి, గోలేటి పట్టణ ప్రధానకార్యదర్శి కోట రాజేష్ పాల్గొన్నారు.

యాజమాన్యం కార్మిక సంక్షేమంపై శ్రద్ధ చూపాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సింగరేణి యాజమాన్యం కార్మికుల రక్షణపై చూపే శ్రద్ధ వారి సంక్షేమంపై చూపడం లేదని సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎండాకాలంలో ఎండలు ముదురుతున్న అన్ని ఏరియాల్లో మజ్జిగ ప్యాకెట్లు ఇస్తున్న కూడా మందమర్రి ఏరియాలో ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఇచ్చే మజ్జిగ ప్యాకెట్లను సైతం 10 రోజులు గడుస్తున్న ఇంతవరకు ఇవ్వడంలేదన్నారు. గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలుగా కొనసాగుతూ సింగరేణి కార్యక్రమాల్లో పాల్గొనే నాయకులు ఎందుకు ప్రశ్నించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన మందమర్రి జీఎం స్పందించి వెంటనే మజ్జిగ ప్యాకెట్లను పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాలని, చల్లని నీరు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, జడల ప్రవీణ్ సంకె వెంకటేష్, లింగాల రమేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణుడి పూజలు

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని ధనూర్‌హెట్టి గ్రామంలోని శ్రీ కృష్ణుడి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత నాలుగు రోజులుగా జెండాలను ఊరేగింపు చేసి, గంగాజలంలో శుద్ధి చేసిన అనంతరం ఆలయంలో అభిషేకం, భోనాలు, అగ్నిగుండాల ప్రవేశం, జెండాల నిలుపు, బలి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తలోడి, ధనూర్‌హెట్టి గ్రామాల ప్రజలందరు సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కౌటాల భీమన్న ఆలయం ప్రధాన అర్చకుడు టేకం పోశయ్య, పెద్దలు మహేష్, శంకర్ పాల్గొన్నారు.

63 నేషనల్ హైవే బాదితుల సంఘం ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా కందుల రమేష్, బొడ్డు మల్లేష్ ఎన్నిక



నవతెలంగాణ-హాజీపూర్

మండలంలో నిర్మిస్తున్న 63వ నేషనల్ హైవే బాదితుల సంఘం నూతన కార్యవర్గన్ని ఆదివారం గుడిపేట్‌లో ఎన్నుకున్నారు. ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా కందుల రమేష్, బొడ్డు మల్లేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించే జాతీయ రహదారి-63 ప్లాన్ పక్షపాతం వుందనారు. ప్లాన్‌లో లోపాలు వున్నాయని, గతంలో వచ్చిన ప్లాన్‌కు భిన్నంగా నిర్మిస్తున్నారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యారలుల నుంచి ఎన్ హెచ్ అధికారులు రూ.కోట్ల లంచం తీసుకుని ప్లాన్ మార్పు చేశారన్నారు. రోడ్డుకు కేవలం ఒక వైపు మాత్రమే వెడల్పు చేయడంతో రోడ్డు పక్కన ఇండ్లు పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. రోడ్డుకు రెండు వైపులా భూ సేకరణ చేయాలని కోరారు. గతంలో ఎల్లంపల్లిలో ఇండ్లు కోల్పోయి రోడ్డు పక్కన కట్టుకుంటే ఇప్పుడు రోడ్డు వెడల్పు పేరుతో ఇండ్లని కోల్పోతే మమ్మల్ని ఆదుకునేదెవరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి, భూమి పరిహారం ఎంతో తేల్చిన తరువాతే భూసేకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న మార్కెట్ వాల్యూ ప్రకారమే పరిహారం చెల్లించాలని, ఉపాధి కోల్పోతున్న వారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు, భూములు కోల్పోతున్న గ్రామాల్లో కమిటీలు వేసి హాజీపూర్ మండల కమిటీ ఏర్పాటు చేసి ముందుకు పోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ 63 బాధితుల సంఘం గుడిపేట్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బేర పోచయ్య, లగిషెట్టి రాజయ్య, దొమ్మటి సత్తయ్య, రాజేష్, మల్క నగేష్, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, బింగి వెంకటేష్, చారి, సురేష్, బొడ కుంటి మల్లేష్, మల్క బాపు, తిప్పని మల్లేష్, వినోద్ పాల్గొన్నారు.

రేపు మహనీయుల జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-మంచిర్యాల



నేతకాని సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని సంఘం నాయకులు కోరారు. ఆదివారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయమల్లు మాట్లాడుతూ ఏప్రిల్ 11న మహాత్మా జ్యోతిరావు పూలే ఏప్రిల్ 14న బాబా సాహెబ్ అంబెడ్కర్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మండల గ్రామ స్థాయిలో కూడా అధిక సంఖ్యలో మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుమడుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జాడి తిరుపతి, నాయకులు కామెర భానుదాస్, సిగ్గెం రమేష్, జాడి రాజెష్, కుమార స్వామి అర్జున్ పాల్గొన్నారు.

ముస్తాబైన దేవాపూర్ పోలీస్ స్టేషన్



నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్‌స్టేషన్ సుందరంగా ముస్తాబైంది. నూతనంగా పోలీస్‌స్టేషన్ భవనానికి రంగులతో తీర్చి దిద్దారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో సైతం నూతన కట్టడాలతో తీర్చి దిద్దారు. దీంతో కొత్త శోభతో దేవాపూర్ పోలీస్ స్టేషన్ కళకళలా డుతుంది. సోమవారం రామగుండం సీపీ పర్యటనలో భాగంగా దేవాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేయనున్నారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
సోమవారం 10 ఏప్రిల్ 2023

రిమ్స్‌లో స్టైల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో స్టైల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్ మాట్లాడుతూ గత 22 వారాలుగా సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం తమవంతుగా రోగుల సహాయకులకు, పేదలు, నిస్సహాయుల ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు, భూరె సురేష్, రామకృష్ణ, విశాల్, గంభీర్ పాల్గొన్నారు.



రాంజీ గోండ్ 163వ వర్ధంతి

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో మొదటి స్వాతంత్ర్య సమరయోధుడు మర్సుకోల రాంజీ గోండ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాంజీ గోండ్ చిత్రపటానికి పూల గ్రామాలలు వేసి నివాళ్లర్పించారు. దీంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో స్థానిక యువకులు రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెడ్మ కిషన్, ఆదివాసీ నాయకపోడ్ రాష్ట్ర కోశాధికారి కొమ్ముల బాపు, సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు పల్లె మల్లయ్య, కుర్సింగ తిరుపతి, కొడప భీంరావు, మంగ శ్రీకాంత్, రెడ్డి లక్ష్మణ్, నవీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు తరలి రావాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణకు జిల్లా నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ జిల్లా చైర్మెన్ దుర్గం శేఖర్ అన్నారు. ఆదివారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 13, 14 తేదీల్లో జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ విగ్రహా విష్కరణ, జయంతి మహోత్సవాన్ని ఘనంగా చేపట్టనున్నామని తెలిపారు. 13న సాయంత్రం 6గంటలకు విగ్రహావిష్కరణ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా 14న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి మహోత్సవ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న బౌద్ధ ఉపాసక్, ఉపాసికులు అంబేద్కర్‌వాదులు కుల, మత, రాజకీయాలకు అతీతంగా అట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి, విగ్రహావిష్కరణ ఉత్సవ కమిటీ సభ్యులు మేకల మల్లన్న, మల్యాల స్వామి, కాంబ్లే బాబాసాహెబ్, రత్నాజాడే ప్రజ్ఞకుమర్, సోగల సుదర్శన్, రాజు, రాజు పటాడే, దాదాసాహెబ్ జబాడే, శాలిక్‌రావు నగరాడే, అల్లూరి భూమన్న అల్లోల సంతోష్, ప్రశాంత్ కుమార్, మోహన్, ఫయిమ్, నక్క రాందాస్, ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

- బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్



నవతెలంగాణ-బోథ్

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని బీఆర్ఎస్ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ అన్నారు. ఆదివారం బోథ్ సాయి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా ఇన్‌చార్జి గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరుతున్నాయని అన్నారు. ఒకే పార్టీలో ఉంటూ వర్గాలు సృష్టించి, ఇలా వేరువేరు సమావేశం నిర్వహించడం సరైంది కాదని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, రైతుబంధు, రైతు బీమా, గృహలక్ష్మి, కేసీఆర్ కిట్, లాంటి పథకాలు ప్రవేశపెట్టి దేశంలో నెంబర్‌వన్‌గా నిలిచిందని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సంధ్యారాణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ రుక్‌మాన్ సింగ్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, ఆత్మ చైర్మెన్ మల్లెపూల సుభాష్, నాయకులు ఎలుక రాజు, మొట్టె కిరణ్ కుమార్, మెడిచెల్మ ప్రవీణ్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అధికారులు, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-రెబ్బెన

బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి వన్‌ఇంక్లైన్ ఆవరణలో 1977 నుండి 2016 వరకు పనిచేసిన అధికారులు, ఉద్యోగులు ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. బెల్లంపల్లి ఏరియాలో 2001 నుండి 2006 వరకు పనిచేసిన అప్పారావు, జనరల్ మేనేజర్ రిటైర్డ్, కరుణాకర్, రిటైర్డ్ ఎస్ఓటు జీఎం సాహెబ్ హుస్సేన్, ఏజెంట్ రిటైర్డ్ శ్రీనివాసచారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ మణుగూర్ ఓపెన్‌కాస్టు నూక రమేష్, ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్ఎంఎస్ ప్లాంట్ రామగుండం వెంకటేశ్వర్‌రావు, ఏజెంట్ కేటీకే గ్రూప్ రమణ(క్వాలిటీ మేనేజర్) రామగుండం, గతంలో పనిచేసిన వారందరు ఒకేచోట కలుసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పూర్వ ఉద్యోగులందరిని ఈ రోజు కలుసుకోవడం చాలా సంతోషకంగా ఉందని, అలాగే గోలేటి వన్‌ఇంక్లైన్‌లో పనిచేసిన ఉద్యోగుల గత తీపి జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ కేహెచ్ఎస్ గుప్తా, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు మల్రాజ్ శ్రీనివాస్‌రావు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ కార్యదర్శి పేరం శ్రీనివాస్‌రావు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన భగవద్గీత పారాయణం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలంలోని శంకర్ గూడ గ్రామంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న శ్రీమద్ భగవద్గీత పారాయణం అట్టహాసంగా ముగిసింది. శ్రీ శుభం మహారాజ్ ఆధ్వర్యంలో భగవద్గీత కథను వివరించారు. ఈ కార్యక్రమానికి చుట్టూ పక్కల గ్రామాలైన మెండాపల్లి, ముత్నూర్, దనోర(బి), దేవాపూర్ తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ముగింపు రోజున మహిళల ఆధ్వర్యంలో భజనలతో గ్రామమంతా ఊరేగింపు నిర్వహించారు. గ్రామస్తులు వచ్చిన భక్తులకు ప్రతి రోజు నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ యోగేష్ మానే, కేశవ్ గుట్టే, కాంతు, బాలాజీ, సుర్నర్ శ్రీనివాస్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నాసిరకంగా కళ్యాణ మండపం పనులు

- అధికారుల పర్యవేక్షణ లోపం



నవతెలంగాణ-కుబీర్

ప్రభుత్వం ఒక అభివృద్ధి పని చేపడుతోందంటే దానికి సంబంధించిన నిధులు, నాణ్యత ప్రమాణాలను తెలియజేస్తూ, టెండర్‌లను పిలుస్తుంది లేదంటే పనిస్థాయిని బట్టి నామినేషన్ వర్క్ కింద నిధులు మంజూరు చేసి కాంట్రాక్టర్‌కు పనులను అప్పగిస్తుంది. దీనికి బిన్నంగా ఓ కాంట్రాక్టర్ పనులు చేపడుతున్నాడు. మండలంలోని పార్డి(బి) గ్రామంలో మంజూరైన కళ్యాణ మండప పనులు ఓ కాంట్రాక్టర్ ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించకుండా ఇష్టారీతిన పనులు చేపడుతున్నాడు. పనులను పర్యావేక్షించాల్సిన సంబంధిత శాఖ అధికారులు అటూవైపు చూడకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేపట్టుతున్నట్టు గ్రామస్తులు పలువురు ఆరోపించారు. రూ.50లక్షలతో నిర్మిస్తున్న కళ్యాణ మండప పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండపం నిర్మాణం ప్రభుత్వం నిబంధనల ప్రకారం 100 మీటర్ల పొడవు, 60 ఓటర్ల వెడల్పు ఉండాలి. కానీ ఇక్కడి కాంట్రాక్టర్ సుమారుగా పది ఫీట్ల వరకు పొడవు వెడల్పులు తక్కువగా చేపట్టినట్టు ఆరోపిస్తున్నారు.

అధికారుల పర్యావేక్షణ లోపం...

మండలంలోని పార్డి(బి) గ్రామంలో చేపట్టిన కళ్యాణ మండప పనులు పనులను పరిశీలించడంలో అధికారులు విఫలమయ్యారు. ఎప్పటికప్పుడు పనుల

పనులు నాసిరంగా సాగుతున్నాయి...

గ్రామంలో రూ.50లక్షలతో చేపడుతున్న కళ్యాణ మండప పనులు నాసిరకంగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వం సూచించిన నిబంధన ప్రకారం పనులు చేపట్టడం లేదు. సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షణ చేయకపోవడంతోనే ఇష్టారీతిన పనులు జరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పనులను పర్యవేక్షించి, నాణ్యత ప్రమాణాలతో కొనసాగేవిధంగా చూడాలని కోరుతున్నారు.

ఎస్.పోశెట్టి పార్డి(బి)

నిబంధనల ప్రకారం పనులు చేపట్టేలా చూస్తాం

పనులను ఎప్పటికప్పుడు పరిశీలించి, కళ్యాణ మండప నిర్మాణ పనులు నిబంధనల ప్రకారం చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు పాటించకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటాం.

దామోదర్‌రెడ్డి జేఈ



నాణ్యత ప్రమాణాలను పరిశీలించాల్సిన అధికారులు పరిశీలించకపోవడంతో కాంట్రాక్టర్ తన ఇష్టం వచ్చినట్టుగా నిర్మాణ పనులు చేపట్టినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రాంజీ గోండు సేవలు మరువలేనివి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

గిరిజనుల హక్కుల సాధన కోసం పోరాడిన రాంజీ గోండ్ సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. ఆదివారం 163వ రాంజీ గోండ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ, గిరిజనుల హక్కుల సాధన కోసం పోరాడి ప్రాణాలర్పించిన రాంజీ గోండ్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు తెలియజేసేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రాంజీ గోండ్ పోరాట స్ఫూర్తితో ఆదివాసీ గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాంజీగోండ్ 163వ వర్ధంతి సందర్భంగా పోలీస్ శాఖ తరపున నివాళులర్పించడం జరిగిందని అన్నారు. ఆదివాసీ, గిరిజనుల సమస్యల పరిష్కారానికి పోలీస్‌శాఖ కృషి చేస్తుందని తెలిపారు. అంతకు ముందు కలెక్టర్, ఎస్పీలు, డీసీసీబీ చైర్మెన్, ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు జెండా ఆవిష్కరించి, రాంజీ గోండ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఉట్నూర్: ఆదివాసులకు నీరు, అడవి అనే నినాదంతో ఉద్యమించిన తొలి అమరుడైన రాంజీ గోండ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వర్ధంతి ఉత్సవ కమిటీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆత్రం భుజంగ్ రావ్ అన్నారు. రాంజీ గోండ్ 163వ వర్ధంతిని స్థానిక రాంజీగోండ్ చౌక్, రాంజీ గోండ్ నగర్‌లలో ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, సంస్కృతి, సాంప్రదాయబద్ధంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరయోధుడైనటువంటి రాంజీ గోండ్ చరిత్రను నాటి పాలకులు బయటకు రాకుండా ప్రభుత్వాలు అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. రాంజీగోండ్ పేరిట మ్యూజియం ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందన్నారు. ట్యాంక్‌బండ్‌పై రాంజీ గోండ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అన్నారు. రాంజీ గోండ్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఆత్రం సుగుణ, నాగోరావ్, రాందాస్, రామారావు, వెంకటేశ్వర్, హన్మంత్‌రావ్, సాయి, మధు, రాజేశ్వర్, మహేందర్, కోటేశ్వర్, శ్రీను ఉన్నారు.



ప్రకాష్ అంబేద్కర్ పర్యటనకు పటిష్ట భద్రత కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హైదరాబాద్‌కు రానున్న అంబేద్కర్ ముని మనువడు ప్రకాష్ అంబేద్కర్‌కు ప్రభుత్వం పటిష్టమైన భద్రత కల్పించాలని వంచిత్ బహుజన అఘాడి (వీబీఏ) పార్టీ జిల్లా వర్కింగ్ అధ్యక్షులు సూర్యవంశీ విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వీబీఏ పార్టీ రాష్ట్ర నాయకులు బండి విజయ్, ఆనంద్ సూచనల మేరకు హైదరాబాద్ సభకు తమకు కూడా ఆహ్వానం అందిందని బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల భారీ విగ్రహ ఆవిష్కారానికి ముఖ్యఅతిథిగా వీబీఏ పార్టీ వ్యవస్థాపకుడు ప్రకాష్ అంబేద్కర్‌ను సీఎం కేసీఆర్ ఆహ్వానించారని పేర్కొన్నారు. అయితే అట్టి కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనకు ప్రభుత్వం పటిష్టమైన బందోబస్తు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర వీబీఏ పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్స్‌తో సహా వివిధ జిల్లాల నుండి ముఖ్య నాయకులు సదరు అంశంపై చర్చించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక కూడా ఇచ్చామని పేర్కొన్నారు. ఆ నివేదికలో హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు వస్తున్న ప్రకాష్ అంబేద్కర్‌కు ఎటువంటి అవమానం కలగకుండా చర్యలు చేపట్టాలని వారి మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. అంతేకాకుండా సభ అనంతరం ప్రకాష్ అంబేద్కర్ తిరిగి వెళ్లేంత వరకు ఆయనను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వా నిదేనని స్పష్టం చేశారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పూర్తిగా బౌద్ధ సాంప్రదాయం, బౌద్ధ భిక్షువుల చేతుల మీదుగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీబీఏ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యవంశీ విద్యాసాగర్, మహిళ ఆగాడీ జిల్లా నాయకురాలు వైశాలి యసంకర్, పట్టణ అధ్యక్షుడు సిద్ధార్థ్, పట్టణ ఉపాధ్యక్షుడు నుజర్, పట్టణ జనరల్ సెక్రటరీ ధమ్మ కీర్తి, నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

మందుబాబులు సీసాలు పాడేయొద్దు

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

మందుబాబులు ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా మద్యం సీసాలు తాగి పగుల గొట్టి పాడేయొద్దని పలువురు రైతులు కోరుతున్నారు. ప్రతి రోజు గోదావరి నది తీర ప్రాంతంలో మందుబాబులు మద్యం తాగి ఇష్టం వచ్చినట్టు పాడేయడంతో చుట్టుపక్కన గల పంటలో పొలాల్లో మద్యం తాగి సీసాలు పగులగొట్టడం, పాడేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తీర ప్రాంతంలోని పంటపొలలకు చెందిన రైతులు, రైతు కూలీలు, తరుచూ ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం మద్యం తాగుతూ మందుబాబులకు గొదావరి తీర ప్రాంతం అడ్డాగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఖానాపూర్ శివారు ప్రాంతంలో, కాలినడక దార్లలో, ఎక్కడ పడితే అక్కడ మద్యం తాగి సీసాలు పగులగొట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించేల పాడేస్తున్నారు. దీంతో ఖాళీ ప్రదేశాలు ఆకతాయిలకు అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారుతున్నాయి. ఇప్పటికై పోలీసుల అధికారులు స్పందించి, అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



కాళ్లకు గుచ్చుకుంటున్నాయి..

మా పొలం గోదావరి నదికి వెళ్లే దారిపక్కనే ఉంటుంది. ఈ ప్రాంతానికి పలువురు మద్యం తాగటానికి వస్తూపోతుంటారు. కొందరు తాగి ఖాళీ బాటిళ్లను ఒకచోట వదిలేసి వెళ్లిపోతారు. మరి కొందరైతే తాగిన మైకంలో ఖాళీ బాటిళ్లను పగులగొట్టి ఎక్కడపడితే అక్కడ పాడేస్తున్నారు. దీంతో పొలంలో సీసా ముక్కలు గుచ్చుకుని తరుచూ ప్రమాదాలకు గురవుతున్నాం. ఇప్పటికైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.



వంజరి రాజేవు రైతు

ఘోర రోడ్డుప్రమాదం.. ఇద్దరు దుర్మరణం..

- ఫంక్షన్‌కు వెళ్లి వస్తూ అనంతలోకాలకు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం చెందిన విషాద ఘటన నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం మహబూబ్ ఘాట్‌లో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, సారంగాపూర్ పోలీసులు వివరాల ప్రకారం... ఇచ్చోడ మండలం ముక్రా(బి) గ్రామానికి చెందిన శ్రీకాంత్, నాందేవ్ తమ వరుసకు బావ అయిన బంధువుల ఫంక్షన్ కోసం అడెల్లి పొచ్చమ్మ ఆలయానికి ద్విచక్రవాహనంపై వెళ్లారు. తిరిగి ఇచ్చోడకు వస్తున్న క్రమంలో ఆదిలాబాద్ నుండి నిర్మల్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు అతివేగంగా, వస్తు ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో నాందేవ్(39) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాగా శ్రీకాంత్(36) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శ్రీకాంత్ తల్లి రుక్మిణిభాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సారంగాపూర్ పోలీసులు ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర ఉమ్మడి సమావేశానికి జిల్లా నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ హాల్‌లో ఆదివారం దేశంలోనే తొలిసారి నిర్వహించిన సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర ఉమ్మడి సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు పాల్గొన్నారు. వీరితోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిపిఐ, సీపీఎం జిల్లా, మండల బాధ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కాగా సమావేశానికి సీపీ(ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ జాతీయ కార్యదర్శి డి.రాజా హాజరై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాజ్యాంగ పరిరక్షణ, లౌకిక భారతాన్ని రక్షించాల్సిన కర్తవ్యాలపై శ్రేణులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీపీ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, జిల్లా కమిటీ సభ్యులు కిష్టన్న, సురేందర్, సోమేష్, మంజుల, జమున, శకుంతల, స్వామి ఇతర మండలాల, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

చిన్నారుల థేరపి కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

మానసికంగా ఎదుగుదల లేని చిన్నారుల సౌకర్యార్థం పట్టణంలో థెరపీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని ద్వారకా నగర్‌లో విజ్ఞాన్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన థెరపీ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. చిల్డ్రన్స్ థెరపీ సెంటర్‌లో అందించే సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమ అతిథులను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ మానసిక ఎదుగుదల లేని చిన్నారుల కోసం స్థానికంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మాట్లాడటం రాని చిన్నారులు మాట్లాడేందుకు వీలుగా తగిన చికిత్సలు ఆ కేంద్రంలో అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పిల్లలతో పాటు వారి తల్లితండ్రులకు సైతం నూతనంగా అందిస్తున్న ఆ సేవలు కొంత సాంత్వన కలిగించనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి, కౌన్సిలర్లు బండారి సతీష్, ఆకుల ప్రవీణ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోన సముందర్‌లో స్థానిక సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ డిసిసిబి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా సహకార అధికారి సింహాచలం, ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, జడ్పిటిసి సభ్యురాలు పెరుమాండ్ల రాధా రాజా గౌడ్, సర్పంచ్ ఇంద్రాల రూప రాజేందర్, వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, ఉప సర్పంచ్ పేరం లింబాద్రి, సింగిల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల రాజన్న, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, విండో కార్యదర్శి రాజేశ్వర్, సింగిల్ విండో డైరెక్టర్లు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోగ అమర్, రైతులు, నాయకులు, సివిల్ సప్లై అధికారులు, తదితరులు పాల్గొన్నారు.